నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 17, జూన్ 2024 8 పేజీలు



## బాధ్యతలు చేపట్టిన కలెక్టర్



ప్రభాతవార్త, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా తేజస్ నందలాల్ పవార్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. కలెక్టరేట్‌లో ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అదనపు కలెక్టర్ బిఎస్.లత, వివిధ శాఖల అధికారులు పుష్ప గుచ్ఛాలు కలెక్టర్‌కి అందజేసి అభినందనలు తెలిపారు. కలెక్టరేట్ లోని ఎన్జీవోస్ సంఘం నాయకులు కూడా ఆయనను కలిసి అభినందించారు.

# కరువైన స్పష్టత

- సందిగ్ధంలో అధికారులు
- ఆందోళనలో అన్నదాతలు
- రేషన్‌కార్డునే ప్రామాణికంగా తీసుకునే ఆలోచనలో ప్రభుత్వం




భువనగిరి, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ అమలుపై కసరత్తును వేగవంతం చేస్తున్న తరుణంలో స్పష్టత కరువైనట్లు క్షేత్రస్థాయిలో కనిపిస్తుంది. ఏఏ సంవత్సరం రైతులు రుణాలు పొందారో స్పష్టత ఇవ్వకుండా బ్యాంకర్లకు పంట రుణాల వివరాలను తెప్పించుకునేందుకు ప్రభుత్వం నుంచి మౌఖిక ఆదేశాలు జారీ కావడంతో బ్యాంకు అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వం వాస్తవంగా ఎన్నికల ముందు రూ.2లక్షల లోపు పంట రుణాలు పొందిన రైతుల రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని స్పష్టమైన హామీను ఇవ్వడంతో పోటీ పడి గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ రైతాంగం రుణాలు పొందారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం డిశంబర్ 11, 2018లోపు లక్ష రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని ప్రకటించింది. ఇందులో భాగంగా యాదాద్రిభువనగిరి జిల్లాలో రూ.1,18,036 మంది రైతులకు సుమారుగా రూ.942.14 కోట్లు రుణమాఫీ కింద ఉపశమనం కలిగే అవకాశాలు ఉన్నాయి. 2వ పేజీలో...

## నల్గొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సి.నారాయణ రెడ్డి



8లో...

# దూరమైన ధరలు



- తగ్గిన కూరగాయల ఉత్పత్తి
- సామాన్యులపై మోయలేని భారం
- పూడని రైతుల పెట్టుబడి
- వర్షా బావ పరిస్థితులతో తగ్గిన ఉత్పత్తి

ప్రభాతవార్త, సూర్యాపేట: ధరల పెరుగుదల సామాన్య ప్రజానీకంపై మోయలేని భారం మోపింది. ఇప్పటికే నిత్యవసర వస్తువుల, గ్యాస్, డీజిల్ ధరల పెరుగుదలతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జీవనం భారంగా పరిణమించిన తరుణంలో ధరల పెరుగుదల ఇబ్బందిగా మారింది. రెక్కాడితేగాని డొక్కాడని ప్రజల పరిస్థితి ధరల పెరుగుదల కారణంగా పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. తీవ్ర వర్షా బావ పరిస్థితుల నేపథ్యంలో వారం రోజుల్లో కూరగాయల ధరలు నింగి అంటాయి. పేద ప్రజలకు ధరలు అందుబాటులో లేవు. ఒక్కసారిగా పెరిగిన కూరగాయల ధరలు ప్రజల జీవన విధానంపై ప్రభావం పడింది. గడచిన వానాకాలం, యాసంగి సీజన్‌లో ఆశించిన వర్షాలు కురవకపోవడంతో అన్ని రకాల కూరగాయలు ఉత్పత్తి తగ్గింది. రాష్ట్రవ్యాప్తంగా కూరగాయల ఉత్పత్తి తగ్గడంతో ధరలు పేద ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయి. పక్క రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నప్పటికీ ధరలు విపరీతంగా ఉండడంతో కొనుగోలు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. 2వ పేజీలో...

## భక్తులతో కిక్కిరిసిన యాద్రాద్రి



8లో...

# దూరమైన ధరలు

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కూరగాయలు సాగుచేసిన రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారయింది. కిలో ఉల్లిగడ్డ, కిలో టమాట, కిలో రూ.50 నుంచి రూ.60 ధర పలుకుతుంది. వారం రోజుల క్రితం తక్కువ ధరలు పలికిన కూరగాయలు ఉత్పత్తి తగ్గిన కారణంగా రెండింతలు ధరలు పెరగడంతో ప్రజలకు పాలుపోని పరిస్థితి నెలకొంది. పచ్చిమిర్చి, చిక్కుడు, బీరకాయ, బెండకాయ, సోయాబీన్, దోసకాయ, పొట్లకాయ తదితర కూరగాయల ధరలు కిలో రూ.80 వరకు ధర పలుకుతుంది. ధరలు డబల్ కావడంతో రోజువారి కూలికి వెళ్లి పదోవరక సంపాదించుకుంటున్న వారు కూరగాయలు కొనుగోలు చేసుకోలేక పచ్చళ్ళు వేసుకొని తినాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతు బజార్లకు కూరగాయల ధరలకు, బయట మార్కెట్‌లో కూరగాయల ధరలకు ఎంతో వ్యత్యాసం ఉంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్కెట్‌లో కూరగాయలు దొరకకపోవడంతో సమస్య జటిలమవుతుంది. ప్రతి సవత్సరం ప్రభుత్వము కూరగాయల తోటల సాగుకు సబ్సిడీపై విత్తనాలను అందజేస్తుంది. డ్రిప్పు ఇరిగేషన్ సౌకర్యం కూడా కల్పించారు. వర్షా బావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ బోర్లు నిర్మించుకొని కూరగాయల తోటలు సాగు చేసినప్పటికీ పూర్తిస్థాయిలో నీరందక పలు చోట్ల తోటలు ఎండిపోయాయి. భూగర్భ నీటిమట్టం అడుగంటుటంతో నీరు అందక ఉత్పత్తి తగ్గింది. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు సలహాలతో కూరగాయాల తోటలు సాగు చేశారు. అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చినప్పటికీ వర్షాభావ పరిస్థితులు రైతులను నష్టపరిచాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది రైతులు కూరగాయల తోటల సాగుపై మొగ్గు చూపారు. కాయకూరలతో పాటు ఆకుకూరలైన గోంగూర, పాలకూర, చుక్కకూర, కోతిమీర, పుదీనా తదితర ఆకుకూరల ఉత్పత్తి కూడా తగ్గింది. సంబంధిత శాఖ అధికారులు నిర్ణయించిన లక్ష్యం ప్రకారం కూరగాయల ఉత్పత్తి రాలేదు. ముఖ్యంగా ఆయకట్టులేని గ్రామాల్లో ఎక్కువ శాతం రైతులు కూరగాయల తోటల సాగుకు ప్రాధాన్యత ఇచ్చారు. బోర్లు, డ్రిప్పు ఇరిగేషన్‌తో తోటలను సాగు చేశారు. పెట్టిన పెట్టుబడి కూడా పూడని పరిస్థితి నెలకొంది. అప్పుల పాలయ్యామని కూరగాయల తోటల రైతులు అంటున్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టగా ఆశించిన వర్షాలు కురవక కూరగాయల ఉత్పత్తి తగ్గింది. అప్పుల ఊబిలోకి నెట్టి వేయబడ్డామని రైతులు వాపోతున్నారు. గత సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్‌లలో వర్షాభావ పరిస్థితులతో వరి దిగుబడి కూడా తగ్గింది. కొంతమంది రైతులు భూములకు సాగు చేయలేదు. క్రాఫ్ హాలిడే ప్రకటించారు. పంట చేతికొచ్చే సమయంలో కూరగాయల తోటలు సాగుచేసిన రైతులు కూడా ఇబ్బందులు పడక తప్పలేదు. కూరగాయల తోటల సాగును ప్రోత్సహించి ఉత్పత్తులను పెంచేందుకు ప్రభుత్వము కృషి చేయాలని, పెరిగిన కూరగాయల ధరలను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

# కరువైన స్పష్టత

మొదటి పేజీ తరువాయి

కాగా అప్పటి ప్రభుత్వం రూ.25వేల లోపు ఒక దఫా, రూ.50వేల లోపు మరో దఫా, రూ.1లక్ష లోపు పంట రుణాలను మాఫీ చేసేందుకు స్పష్టమైన ప్రణాళికలను సిద్ధం చేసి రైతుల ఖాతాలో నిధులను జమ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అందుకు సంబంధించిన నిధులను సైతం జమ చేసే కార్యక్రమానికి వేగవంతం చేసింది. కాగా వాస్తవంగా ఒక కుటుంబానికి రూ.2లక్షలు మాఫీ చేస్తున్నా, ఒక వ్యక్తికి రూ.2లక్షల మాఫీ చేస్తున్నా, ఏ రోజు నాటికి రూ.2లక్షల రుణాలను మాఫీ చేస్తుందో కటాఫ్ తేదీని నిర్ణయించకపోవడంతో అటు బ్యాంకు అధికారులు, ఇటు రైతులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ప్రభుత్వం మౌఖిక ఆదేశాల మేరకు బ్యాంకు అధికారులు ఏప్రిల్ 01, 2019 నుంచి డిశంబర్ 09, 2023 మధ్యలో, డిశంబర్ 12, 2018 నుంచి, డిశంబర్ 09, 2023 మధ్యకాలంలో, డిశంబర్ 12, 2023 మధ్య కాలంలో ఏ రైతు రూ.2లక్షల లోపు పంట రుణాలు పొందారో వేరు వేరుగా జాబితాలు సిద్ధం చేశారు. సిద్ధం చేసిన జాబితాలను ప్రభుత్వానికి గత రెండు రోజుల క్రితం పంపించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా కుటుంబానికి రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నట్లు త్వరలో జరగనున్న క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటే మరింత గందరగోళం పరిస్థితులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. దీని కంతటికి ప్రధాన కారణం కుటుంబానికి రూ.2లక్షల రుణం మాఫీ చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే రేషన్‌కార్డు ప్రామాణికంగానే రుణమాఫీ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో ఉన్న పాలకవర్గాలు సైతం రేషన్‌కార్డునే ప్రామాణికంగా తీసుకుని రుణమాఫీని వేసిన సంఘటనలు ఉన్నాయి. గత కొంతకాలంగా నూతన రేషన్‌కార్డులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో కుటుంబంలో ఉన్న కొడుకులు వేరు కుటుంబాలుగా విడిపోయి దశాబ్దాలు గడిచిపోతున్నా కొత్త రేషన్‌కార్డులు అందిన దాఖలాలు లేకుండా పోయాయి. ఫలితంగా ప్రభుత్వం రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకుంటే అనేకమంది రైతు కుటుంబాలకు రుణమాఫీ పథకం అందని ద్రాక్షలా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం త్వరలో జరగనున్న క్యాబినెట్ సమావేశంలో రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకోకుండా గ్రామాల వారిగా రైతు కుటుంబాల వివరాలను సేకరించి నిర్దిష్టమైన ప్రదిపాదనలతో కటాఫ్ తేదీలోపు రూ.2లక్షల రుణాలు పొందిన రైతులకు రుణమాఫీ జాబితాలో చోటు దక్కేలా ఏ మేరకు కసరత్తు చేస్తారో వేచి చూడాల్సిందే.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బైపాస్ నిరసన సెగ


### ఘెరావ్ చేసిన ఎన్‌హెచ్ 566 బైపాస్ రోడ్డు బాధితులు



నలగొండ అర్బన్ ప్రభాతవార్త: ఆప్షన్ 3ని ఎంపిక చేసి మా కుటుంబాలను రోడ్డు పాలు చేయవద్దని, జీవితాంతం మా రక్తాన్ని దార పోసి ఎన్ హెచ 565 బైపాస్ రోడ్డు వద్ద కొనుగోలు చేసినటువంటి ప్లాట్లు, ఇండ్లు పోతే మాకు ఆత్మహత్యలే శరణ్యమని, దయచేసి బైపాస్ రోడ్డులో పోతున్న ఇండ్ల బాధితులు తమను రక్షించాలని కోరుతూ రాష్ట్ర రోడ్లు భవనాలు సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి దండాలు పెడుతూ ఆదివారం నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులోని శివాంజనేయ గార్డెన్ వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నల్లగొండ బైపాస్ రోడ్ బాధితులు ఘోరావ్ చేశారు. బైపాస్ రోడ్డు వల్ల తమ బతుకులు రోడ్డున పడుతున్నాయంటూ గత కొద్ది రోజులుగా ఎన్ హెచ్ 565 బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఉదయం మంత్రి వెంకటరెడ్డి తన నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కనగల్ మండలం దర్వేశిపురంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవ కార్యక్రమానికి వెళ్తుండగా మార్గమధ్యలోని దేవరకొండ రోడ్డులోని శ్రీ శివాంజనేయ గార్డెన్స్ వద్ద అడ్డుకున్నారు. బాధితులు మంత్రికి తమకు బైపాస్ రోడ్డుతో ఎదురవ్వనున్న కష్టనష్టాలను ఏకరవు పెట్టుకున్నారు. అయితే ఈ విషయంలో తానేమీ సహాయం చేయలేనంటూ మంత్రి చెప్పడంతో బాధితులు ఆయన కాళ్లపై పడుతూ తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అవసరమైతే తాను మీకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని హామీ ఇస్తూ అక్కడి నుంచి ముందుకు వెళ్లిపోయారు.

# నేరేడుచర్లలో దొంగల హల్ చల్

### రూ.9 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు అపహరణ



నేరేడుచర్ల జూన్ 16 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సి పాలీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేవాలయం వెనుక గృహంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడి సుమారురూ. 9 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు అపహరించుకుపోయారు. బాధితుడు బుర్రి అప ్పయ్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బుర్రి అప్పయ్య మఠంపల్లి మండలంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. అతని తమ్ముడు బు ర్రి వీరన్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా వర్క్ ఫ్రం హో ం పని చేస్తున్నారు. అప్పయ్య అత్తగారి గ్రామం లింగగిరి, వీరన్న అత్తగారి గ్రామం గణపవరం, కాగా వీరు ఇరువురు ఈనెల 12న బుధవారం అత్తగారి ఇండ్లకు గృహానికి తాళం వేసి వెళ్లారు. నేడు ఆదివారం అప్పయ్య నేరేడుచర్లకు వచ్చి గృహానికి తాళం తీయగా తాళం పగులగొట్టి ఉండటంతో దొంగతనం జరిగినట్లు గమనించి గృహంలోకి వెళ్లి చూడగా రెండు బెడ్ రూమ్‌లలోని బీరువాలు పగులగొట్టి వస్తువులనీ ్న చిందర వందరగా వేసి ఉన్నాయి. అంతేగాకుండా హాల్‌లో ఉన్న టివి సైతం దొంగిలించి వెళ్లారు. సోదరులు ఇరువురికి చెందిన 3 తులాల బంగారు చైన్లు 2, రెండు తులాల బంగారు చైన్లు 2, ఒక తులం బంగారు మాటీలు, అరకిలో వెండి, పూజా సామాగ్రితోపాటు రూ.50 వేల నగదు అపహరించుకుపోయినట్లు గుర్తించారు. గృహంలోని అన్ని గదుల్లో బీరువాలు పగలకొట్టి వస్తువులను చిందర వందరగా పడవేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుర్రి అప్పయ్య ఫిర్యాదు చేయగా నేరేడుచర్ల ఎస్ఐ కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలానికి క్లూస్ టీం వచ్చి ి నమూనాలు సేకరిస్తున్నారు.

# త్యాగాలకు ప్రతిరూపం బక్రీదు పండుగ






-అందంగా ముస్తాబైన మసీదులు, ఈద్గాలు

-ముస్లిం సమాజం జరుపుకునే రెండవ అతిపెద్ద పండుగ బక్రీదు

-నేడు ఈదు జుహ(బక్రీద్) పండుగ

నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త: ముస్లిం సమాజం జరుపుకునే పండుగలలో రెండో పెద్ద పండుగ ఈదుజ్జుహా అంటే బక్రీద్ పండుగ. ఇస్లామిక్ క్యాలండర్‌లో 12వ నెల ఐన జిల్ హిజజ్జా 10వ తేదీన ఈ పండుగ జరుపుకుంటారు. ఈ పండుగ త్యాగానికి ప్రతీక. దైవ ప్రవక్త ఇబ్రహీం( అలై సలాం)ను దేవుడు అనేక సందర్భాలలో కఠిన పరిక్షలకు గురిచేస్తాడు. ప్రవక్త ఇబ్రహీం దేవుడు పెట్టిన అనేక పరిక్షలలో సహనంతో మెలుగుతారు. ఏకేశ్వరోపాసన కారణంగా ప్రవక్త ఇబ్రహీం చిన్నతనంలో ఇంటి నుంచి, యవ్వనంలో దేశం నుండి బహిస్కరించబడి, అనేక కష్టాలను ఎదుర్కుంటారు. దేవుని ఆదేశం ప్రకారం చివరికి తన ఏకైక కుమారుడు ఇస్మాయిల్‌ను దైవ ప్రసన్న కొరకు బలి ఇవ్వడానికి కూడా సిద్ధ పడతాడు ప్రవక్త ఇబ్రహీం. ఈ ఆచరణ దైవానికి చాలా నచ్చి బలి ఇచ్చే కొడుకు స్థానంలో దేవుడు మేకపోతును ప్రవేశ పెడతాడు. ఈ విధంగా మేక ఖుర్బాని అవుతుంది. ఈ విధంగా ప్రవక్త ఇబ్రహీం దేవుని కొరకు అనేక త్యాగాలు చేసి దేవానికి ప్రితి పాత్రుడవుతారు. అప్పటి నుంచి దేవుడు ప్రతి ప్రవక్త సమాజానికి ఖుర్బాని ఇచ్చే సంప్రదాయాన్ని తప్పనిసరి చేశాడు. చివరి దైన ప్రవక్త మహమ్మద్ సమాజం ముస్లింలపై కూడా ఖుర్బాని ఇవ్వడం తప్పనిసరి.

### ముస్తాబైన మసీదులు, ఈద్గాలు

బక్రీదు పండుగ సందర్భంగా నల్లగొండ జిల్లాలోని మసీదులను, ఈద్గాలను అందంగా ముస్తాబు చేశారు. జిల్లాలోని నల్లగొండ మిర్యాలగూడ, హాలియా, చిట్యాల, నార్కట్పల్లి, నకిరేకల్, చండూరు, మర్రిగూడెం, దేవరకొండ, తిప్పర్తిలలో మసీదులు అధికంగా ఉన్నాయి. దీంతో పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో కూడా ఉన్నా మసీదులను, ఈద్గాలను అందంగా ముస్తాబు చేవారు. సంవత్సరంలో ముస్లింలకు ఉండే రెండు పండుగలలో రంజాన్ పండుగ ఒకటి, రెండవది బక్రీద్ పండుగ.... కనుక చాలా వైభవంగా బక్రీద్ పండుగను చేస్తారు.

# మర్రిగూడలో 10మంది పేకాటరాయుళ్ల అరెస్ట్




..రామిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని గుట్టల వద్ద పేకాట శిభిరం
..విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ఫోర్స్ పోలీసుల మెరుపుదాడి
...శనివారం రాత్రి 11 గంటలకు 10మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
...పేకాట స్థావరంలో రూ.3,51,150 నగదు లభ్యం
...రెండు కార్లు,రెండు ద్విచక్రవాహనాలు,9 సెల్ ఫోన్‌లు స్వాధీనం
..మర్రిగూడ పోలీసులకు అప్పగించిన టాస్క్ ఫోర్స్
...చింతపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ
..ఆదివారం దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు
..దేవరకొండ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచిన పోలీసులు
...మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి వెల్లడి

*మర్రిగూడ/చింతపల్లి,16జూన్,ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం రామిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని గుట్టల వద్ద కొందరు వ్యక్తులు భారీ మొత్తంలో పేకాట ఆడుతున్నారన్న విశ్వస నీయ సమాచారం మేరకు నల్ల గొండ టాస్క్ఫోర్స్ పోలీసులు శనివారం రాత్రి 11 గంటల సమయంలో మెరుపుదాడి చేసి పేకాట ఆడుతున్న 10మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం...మర్రిగూడ మండలం రామిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి గుట్టవద్ద రామిరెడ్డిపల్లికి చెందిన పగిళ్ల రమేష్, గట్టుప్పల్ మండలం కమ్మగూడ గ్రామానికి చెందిన మేరుగు శ్రీనివాస్, నోముల రవి శేఖర్, చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన యల్లంకి జగన్,సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన కోల రాములు, మిర్యాలగూడకు చెందిన గాదె మధు,హుజూర్ నగర్‌కు చెందిన శెట్టి శ్రీనివాస్,రామిరెడ్డిపల్లికి చెందిన పాముల శివశంకర్,కావలి నాగార్జున,వాకిటి హరీష్‌లు కలిసి పేకాట ఆడుతుండగా, రైడ్ చేసి అదుపులోకి తీసుకున్నారు.ఈ పేకాట శిభిరాన్ని నిర్వహించే కేసులో ఏ1 పగిల్ల రమేష్ అందరినీ ఆర్గనైజ్ చేస్తూ ఒక్కో ఆటకు రూ.5వేలు కమీషన్ తీసుకుంటున్నట్లు విచారణలో తేలింది.అరెస్టు చేసిన పేకాటరాయుళ్లవద్దనుండి రూ.3,51,150 నగదు,రెండు కార్లు,రెండు ద్విచక్రవాహనాలు,9 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకుని మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో అప్పగించగా, విచారణ నిమిత్తం మర్రిగూడ పోలీసులు చింతపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి 2 గంటల విచారణ అనంతరం ఆదివారం దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి,వీరిపై గేమింగ్ యాక్ట్ 3 మరియు 47 సెక్షన్‌ల కింత కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. ఇదిలా ఉంటే ఈ పేకాట శిభిరం నిర్వహిస్తున్న వ్యకినత ఇప్పటికే పలుమార్లు పేకాట కేసులో అరెస్టు అయినట్లు తెలుస్తోంది.

## సహజ వనరులను సంరక్షించుకుందాం : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ

*చౌటుప్పల్, జూన్ 16 ప్రభాతవార్త*

సహజ వనరులను సంరక్షించుకుందామని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యానాల ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య రాజు అన్నారు. చౌటుప్పల్ మండల గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల కార్యవర్గ సమావేశం సంధ్య అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సహజ వనరులను సంరక్షించుకుందామంటూ సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత బట్టలను ధరించి ప్రతినిత్యం మొక్కలను నాటి సంరక్షించుకుందామన్నారు. వర్షపు నీటిని ఇంకుడు గుంతల్లోకి మల్లించి భూగర్భ జలాలను పెంచుకునేలా ప్రతి ఒక్కరు పాటుడపాలన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించాలని, కుటీర పరి శ్రమలు ప్రోత్సహించాలని, స్వదేశీ, స్వాలంభన, స్వాభిమానంతో జీవించా లన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిబి. కృష్ణారావు, గాంధీ గ్లోబల్ ప్యామిలీ ప్రధాన కార్యదర్శి ఉజ్జిని మంజుల, కోశాధికారి



పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షురాలు బొబ్బిళ్ల సంధ్య, ప్రతినిధులు యానాల రాధిక, శోభారాణి, నీరజ, రాధిక, జయశ్రీ, సింగిరెడ్డి రజిత, స్వప్న, సువర్ణ, సంధ్య, లక్ష్మీ, మంజు, మమత, పుష్ప, కీర్తన, జయ, రూప తదితరులున్నారు.

## అడక్వసిని తొలగించి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

: బోయ రాములు

*చౌటుప్పల్, జూన్ 16 ప్రభాతవార్త*



ఉపాధ్యాయులు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న పదోన్నతులు, బదిలీలు చేపట్టా లని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించడం పట్ల ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల స్కూల్ అసిస్టెంట్ పదోన్నతుల సినియా రిటీ లిస్టులో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు మెరిట్‌లో ఉన్నప్పటికీ అడక్వసి పేరుతో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించడం లేదు. దీని మూలంగా ప్రమోషన్లల్లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పదోన్నతికి అడ్డంకిగా మారిన జిఓ నెం.2లో ఉన్నటువంటి అడక్వసి అనే పదాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తొలగించి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లల్లో అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

## స్థానిక వనరులను సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, జూన్ 16 ప్రభాతవార్త*

స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. లక్కారం స్టేజి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్లప్ప ఎసి లాడ్జీని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎల్లప్ప హోటల్ ఈ ప్రాంత ప్రజలకు గత నలుగు దశాబ్దాలుగా సుపరితమన్నారు. నూతనంగా లాడ్జీని ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, రామాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, చెరుకు లింగస్వామి, కానుగు శేఖర్, నిర్వాహకులు గట్టు ఎల్లయ్య, జానయ్య తదితరులున్నారు



# నేరాలు-దారుణాలు

## విద్యుత్ ప్రమాదంలో ఆపరేటర్ మృతి

*నేరేడుచర్ల జూన్ 16 ప్రభాతవార్త*





రైతు పొలంలో విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగలడంతో ఆపరేటర్ మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన మండవ నాగేశ్వరరావు (44) గరిడేపల్లి మండలం గడ్డిపల్లి సబ్ స్టేషన్‌లో విద్యుత్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తూ నేరేడుచర్ల పట్టణంలో నివసిస్తున్నారు. ఆదివారం అత్తగారి ఊరైన కల్లూరు గ్రామంలో తెలిసిన రైతు పొలంలో ప్రైవేట్ వర్క్ చేసేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలా నికి నేరేడుచర్ల పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్నారు.

## బొలోరో వాహనం ఢీ కొని మహిళ మృతి

-చిన్నారికి గాయాలు



**వేములపల్లి ప్రభాతవార్త:** బొలోరో వాహనం ఢీకొని మహిళ మృతి చెందగా చిన్నారికి గాయాలు అయిన సంఘటన ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ దాచేపల్లి విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండల కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపుకు చెందిన మల్లికంటి కలమ్మ, కళావతి తన కూతురి కుమర్తె(మనవరాలు) ఐషును ఎత్తుకొని ఎన్ఎస్పి క్యాంపు నుంచి వేములపల్లికి అద్దంకి-నార్కట్ పల్లి రోడ్డు వెంబడి నడుచుకుంటూ వస్తుండగా టీఎస్ 05 యూఎఫ్ 6282 నెంబర్ గల బొలోరో వాహనం అతివేగంగా వచ్చి వెనుక నుండి ఢీకొనడంతో కలమ్మ తలకు, కాళ్లకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. మనవరాలు ఐషు తలకి, శరీర భాగాలకు తీవ్ర గాయాలు అవ్వడంతో ఇక్కడే ఉన్న మల్లికట్టి మహేష్ కుమార్, నార్ల కంటి సుధాకర్‌లు కళావతి భర్త మల్లికంటి సంపత్‌కు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న సంపత్ గాయాలతో రక్తపు మడుగులో పడి ఉన్న తన భార్య కలమ్మయను, మనవరాలు ఐషులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న సమయంలో కలమ్మ-కళావతి ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందడం జరిగింది. మనవరాలు ఐషును మెరుగైన వైద్యం నిమిత్తం మిర్యాలగూడలోని స్టారన హాస్పిటల్‌కి తరలించారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు వాహనాన్ని అజాగ్రత్తగా అతివేగంగా వాహనాన్ని నడిపి కళాశతి మృతికి కారణమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, బాపట్ల జిల్లా, బల్లికురవ మండలం, కూకట్లపల్లి గ్రామానికి చెందిన తాళ్ల అంజిరెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**నార్కట్‌పల్లి, జూన్ 16 ప్రభాతవార్త**



చెర్వుగట్టు గ్రామ శివారు భాగ్యనగర్ గ్రన్ సిటీ వెంటర్‌లో ఒక వేప చెట్టు కింద సుమారు 45 నుండి 50 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని మగ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లుగా గుర్తించిన స్థానికులు గ్రామ పంచాయితీ కార్యదర్శికి సమాచారం అందించగా ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. దాదాపు 4-5 రోజుల క్రితం మృతి చెంది మృతదేహం కుళ్ళిపోయనట్టుగా ఉందని వారు ప్రాథమిక నివేదికలో తెలిపారు.చూడడానికి బిచ్చగాడిలా ఉన్న వ్యక్తిగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ్స అంతిరెడ్డి తెలిపారు.

# సీపీఎం పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు

**మునగాల ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) సీపీఐ(ఎం) పార్టీ మునగాల నడిగూడెం పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు రేపాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఈ రాజకీయ శిక్షణ తరగతులను సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు బోధించారు. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను సీపీఐఎం ఏర్పడిన తీరును, ప్రపంచ మానవాళికి కమ్యూనిజమే మార్గమని తెలిపారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్ మధ్యాహ్నం పార్టీ ప్రజా సంఘాల నిర్మాణ అంశమును భవిష్యత్తు కర్తవ్యాలను వివరించారు. ఈ శిక్షణ తరగతులను ప్రిన్సిపాల్‌గా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, నడిగూడెం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి, జడ్పీటీసీ



సభ్యులు దేశిరెడ్డి జ్యోతి, మండల కార్యవర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, వీరబోయిన ఎంకన్న, విజయలక్ష్మి, ఎస్‌కే.సైదా. కొండారెడ్డి, దేశిరెడ్డి, స్టాలిన్ రెడ్డి, వీరాంజనేయులు, కాసాని కిషోర్, రమేష్, సతీష్, వెంకటాద్రి, ఉపేందర్, గోపయ్య, గోగిరెడ్డి, వెంకట్ రెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐసెట్‌లో రాష్ట్రస్థాయిలో 62వ ర్యాంకు సాధించడం అభినందనీయం

**కోదాడ ప్రభాతవార్త:**



శనివారం విడుదలైన ఎంబీఏ, ఏంసీఏ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించిన ఐసెట్ ఎంట్రన్స్ ఫలితాలలో పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాల బీకాం ఫైనల్ ఇయర్ విద్యార్థిని వీరం రెడ్డి సాయి చందన 62వ ర్యాంకు సాధించింది. త్రివేణి డిగ్రీ కళాశాలలో సాధారణ విద్యతో పాటు పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని విద్యాసంస్థల చైర్ పర్సన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఐసెట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థిని వీరాం రెడ్డి సాయి చందన రాష్ట్రస్థాయిలో 62వ ర్యాంకు సాధించడం పట్ల ఆ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. గతంలో కూడా కళాశాల నుండి పీజీ, బీఈడీతో పాటు ఇతర కోర్సుల్లో ఉద్యోగాల ఎంపికలో అనేక మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి ఉన్నత లక్ష్యాలకు ఎదిగారన్నారు. చందనను ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. చందనకు ఉన్నత విద్యలకు కళాశాల పక్షాన పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ శివశంకర్, అధ్యాపకులు కాశయ్య, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు

**మునగాల ప్రభాతవార్త:**



మునగాల వాసవి భవన్ నందు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు డాన్ టు డస్క్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు సేవా కార్యక్రమాల భాగంగా ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ మల్టిపుల్ మిత్తింటి శారద విచ్చేసి ఆరు నెలలుగా జరిగిన కార్యక్రమాలు యొక్క స్థితిగతులను పరిశీలించారు. అనంతరం వృద్ధులకు చేతి కర్రలు, పండ్ల పంపిణీ, విద్యార్థులకు స్టేషనరీ, వాటర్ ట్యాంక్ ఏర్పాటు, నేత్ర అవయవ దాన పత్రాలు సేకరణ, దేవాలయంలో సేవా కార్యక్రమాలు, పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు మాస్కుల పంపిణీ, పది సభ్యత్వాలు చేర్పు మొదలగు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ గుండా సుధా మాధురి, ఐపీసీ గుండా ఉపేందర్, ఆర్ సోమ పద్మ, జెడ్‌సీ వనమా అనురాధ, ఆర్‌ఈసీ బిక్కుమల్ల లక్ష్మి, వాసవి క్లబ్ మునగాల మండల అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్, తోట రమాదేవి, దేవరశెట్టి శ్వేత, చెచిల్లంచర్ల సమత, అరవపల్లి ప్రవీణ్, కందిబండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగానికి దాతల సహకారం అభినందనీయం

**కోదాడ ప్రభాతవార్త:**



క్రీడారంగానికి దాతల సహకారం అభినందనీయమని ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడమైదానంలో గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న ఉచిత వాలీబాల్ క్రీడ శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి విచ్చేసి మాట్లాడారు. క్రీడాకారులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. భవిష్యత్తులో క్రీడాకారులకు క్రీడామైదానాల సౌకర్యాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం దాతలను క్రీడాకారులను పూలమాలలతో సన్మానించారు. మండల విద్యాధికారి సలీం షరీఫ్ అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో ఎస్‌కే.ఆదం, చెరకు అశోక్, నిరంజన్ రెడ్డి, రాజా భాయ్, విష్ణువర్ధన్ రావు, మందా శ్రీను, రాజు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, రామిశెట్టి రంగా, వ్యాయామ ఉపాధ్యాయులు కొండలు, రంగారావు, రవి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతను ఇంటింకి పరిచయం

**బీబీనగర్, జూన్ 16 ప్రభాతవార్త** త్రైత సిద్ధాంత ఆధికర్త భగవాన్ స్వామి ఆచార్య ప్రబోధనంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ఆదివారం జమీలాపేట, చిన్న మహదేవపురం గ్రామాల్లో కృతయుగం నుండి మొట్టమొదటిగా సనాతనమైన టువంటి ఇందూ ధర్మములను దైవ భావములకు అతి దగ్గరగా బోధిస్తూ స్వామి వారు రచించిన ఆధ్యాత్మిక గ్రంధములను త్రైత సిద్ధాంత భగవద్గీతను ఇంటింకి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధాసేవా సమితి భువనగిరి చేర్యాల, జనగాం, మహబూబ్‌నగర్ కమిటీల సభ్యులు దేవేంద్ర, లక్ష్మీనారాయణ, లింగస్వామి, రాము, సాయిరాజ్, కోటి, సూరజ్, ప్రసాద్, భాను, భాస్కర్, లతా, మాధవి, జయమ్మ, సుకన్య, కవిత తదితరులు పాల్గొన్నారు.








## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**నడిగూడెం, జూన్16,ప్రభాతవార్త :**

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 19న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్ తెలిపారు. ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. ఎంపీపీ యాపాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల పరిషత్ సభ్యులను, అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## ఘనంగా ఫాదర్స్‌డే

**నడిగూడెం, జూన్16,ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ఆదివారం ఫాదర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. తండ్రుల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. తమ కుమారులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తు మంచిగా ఉండాలని తండ్రులు ఆశీర్వదించారు. స్వీట్లు పంపిణీ చేశారు. కుటుంబసభ్యుల నడుమ ఆనందోత్సాహాలతో ఫాదర్స్‌డేను జరుపుకున్నారు. ఎంతో శ్రమించి కుమారుల ఉన్నతికి కారకులైన తండ్రుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. సుదూర ప్రాంతాలలో ఉంటున్న వారంతో స్వగ్రామలకు చేరుకుని తండ్రుల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు.

## పాఠ్యపుస్తకాలు సరిపడా అందించాలి

**నడిగూడెం, జూన్16,ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలను అందజేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పలు సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలు, అందకపోవడంతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉన్నందున సరిపడా సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వం పాఠశాలల ప్రారంభం నాటికి పుస్తకాలన్ని సరఫరాచేస్తామని హామీ ఇచ్చి పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. ఈ నెల ఆఖరి నాటిని నిర్ణయించిన లక్ష్యం ప్రకారం పాఠ్యపుస్తకాలను ఆయా పాఠశాలలకు పంపాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో యూనిఫాం, నోట్ పుస్తకాల పంపిణీని నిలిపివేయాలని అన్నారు. విద్యార్థుల నుంచి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధిక మొత్తంలో పైసలు వసూలు చేస్తున్నందున అమ్మకాలను నిలిపివేయించాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**మద్దిరాల, జూన్ 16 ప్రభాతవార్త:**



ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పెద్దూరి అశోక్‌కు గత 16 సంవత్సరాల క్రితం మండల పరిధిలోని కుక్కడం గ్రామానికి చెందిన లక్ష్మీప్రసన్నతో వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. నాలుగు సంవత్సరాలు నుండి భార్య కాపురానికి రాకపోవడంతో మద్యానికి బానిసై మనస్థాపం చెంది ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ విద్య బలోపేతం చేయాలి, ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, జూన్ 16 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించడం ప్రభుత్వ ఉపాధ్యాయుల వంతు అని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం నావంతు అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ కన్వెన్షన్‌హాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుల సమ్మేళనంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయుల కన్నా ప్రభుత్వ పాఠశాలలఉపాధ్యాయుల అర్హత, నైపుణ్యం ఉంటుందని పేర్కొన్నారు. నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధను ఉపయోగించిప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. విద్యతో పాటు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగావైద్యాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం 10 జిపిఎ మార్కులు సాధించిన విద్యార్థులనుసన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ఎంపిపి నందిని, ఎంపిఒ బాలాజీనాయక్, పాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కనీస వేతన జీవోను సవరించి కూలీ రేట్లు పెంచాలి

## రాష్ట్రకార్యదర్శి నారి అయిలయ్య

మిర్యాలగూడ, జూన్ 16 ప్రభాతవార్త

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను వెంటనే సవరించి వ్యవసాయ కూలీ రేట్లు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడలో వ్యవసాయ కార్మిక సంఘం, నియోజకవర్గ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ2012 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతన జీవోను సవరించి కూలీ రేట్లు పెంచిందని, 2014లో ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి కనీస వేతన జీవోను రెండు సంవత్సరాలకు ఒకసారి మార్చాల్సి ఉన్నప్పటికీమార్చకుండా కెసిఆర్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రేవంత్‌రెడ్డిఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వ్యవసాయ పేదల కుటుంబానికి ఏడాదికి 12వేలు అందిస్తామన్న హామీ ఇచ్చారని,అధికారంలోకి వచ్చి 7 నెలలు పూర్తవుతున్నప్పటికీ నేటికి అమలు చేయలేదన్నారు. ఇల్లు లేని పేదలందరికి ఇందిరమ్మ పేరుతో ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు చెప్పారు కాని నేటికి ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా ప్రభుత్వభూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలి ఇవ్వకపోగా ఉన్న గుడిసెలను కూల్చివేసి అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకుగురి చేయడంతో పాటు నిర్వాసితులను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బొజ్జ చిన్న వెంకులు, జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజా, పెంటమళ్ల సుకన్య, ఒగోటి పూలమ్మ, భిక్షం, హన్మంతు, జటంగి సైదులు, నాగరాజు, పిచ్చయ్య, చిన్న వెంకటయ్య, ఇందిరమ్మ, నాగమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అద్వితీయంగా సాగిన ఆత్మీయ కలయిక

త్రిపురారం,16జూన్,ప్రభాతవార్త:

మూడు దశాబ్దాల క్రితం ముగిసిన మురిపాలను పంచుకుంటూ ఆద్యంతం ఆసాంతం ఆహ్లాదకరంగా ఆనందోత్సాహాల మధ్య ఆదివారం జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి వేదిక అయింది జిల్లా పరిషత్ హైస్కూల్ . 1995-96 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న నాటి విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను విద్యార్థి దశలో తాము చేసిన చిలిపి పనులను ఆటపాటలను గుర్తు చేసుకుంటే నేటి జీవన స్థితిగతులను కుటుంబ పరిస్థితులను పంచుకున్నారు.సుదీర్ఘకాలం తరువాత కలుసుకున్న నాటి విద్యార్థులు తమకు విద్యాబోధన అందించిన గురువులైన పాండురంగారావు, సుబ్బారెడ్డి,ఖాజా మొయినొద్దీన్,లక్ష్మీ కాంతారావు, భూపాల్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో ఆట పాటలతో ఆనందోత్సవాల మధ్య గడిపారు.కుటుంబ పోషణ నిమిత్తం వివిధ వృత్తుల్లో స్థిరపడిన నాటి విద్యార్థులు పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆలంపల్లి శ్రీకాంత్,బి.శ్రీనివాస్, కవిత,పద్మ, నాగమణి,ఆఫీదా,భరత్, మట్టయ్య, బాస్కర్,తదితరులు ఉన్నారు.



# బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం,16జూన్,ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన బైరా వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఆదివారం సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను కలిసి వెంకటేశ్వర్లు మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ,కుటుంబ సభ్యులకు అండగా ఉంటానన్నారు.ఆయన వెంట తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి,బైరం కృష్ణ,సురేష్, శీను,శోభన్,ప్రకాష్,సాయి, తదితరులు ఉన్నారు.



## మిర్యాలగూడ వార్త

# మొల్లమాంబ విగ్రహా ప్రతిష్టకు భూమి పూజ



మిర్యాలగూడ, జూన్ 16 ప్రభాతవార్త

రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు మహిళ కవయిత్రి శ్రీ కుమ్మర మొల్లమాంబ విగ్రహాప్రతిష్టకు ఆదివారం మిర్యాలగూడ కుమ్మర సంఘ ప్రతినిధులు భూమి పూజ చేశారు. మొల్లమాంబ చరిత్ర భవిష్యత్తరాలకు తెలిసేలాపట్టణంలోని సాగర్‌రోడ్డుపై విగ్రహ ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) , మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆషాడమాస ప్రారంభం నాటికి విగ్రహాన్నిప్రతిష్టిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మిశెట్టి వేణుబాబు, మల్లికంటి రాములు, మాజీ సర్పంచ్ రేణుబాబు,బొద్దుపల్లి లక్ష్మీనారాయణ, కామిశెట్టి రామకృష్ణ, కామిశెట్టి శ్రీను, నీలకంఠం సాంబయ్య, అంజయ్య, అయ్యన్న, రాములు, పుల్లారావు,గర్వకోటి సైదులు, శ్రీను, అశోక్, శ్రీకాంత్, సైదులు, నర్సింహ, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మందులు సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, జూన్ 16 ప్రభాతవార్త



దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత మందులను రోగులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీనివాస్‌రాజు అన్నారు. జెవివి మిర్యాలగూడ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ గోపాలం శివన్నారాయణ బృందంమార్చ్, పక్షవాతం, బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణశర్మ, శ్రీనివాస్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి

## -చింతా బాబు



*ప్రభాతవార్త, సూర్యాపేట:*

ప్రభుత్వ, కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు పల్లెటి లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యను విద్యార్థులకు అందిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం 12వేల పాఠశాలలను మూసివేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈనెల 19వ తారీఖున హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగే రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి రావూరి విజయ్ భాస్కర్, రాఊష కార్యదర్శి బాణాల అబ్రహం, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి రాపోలు మహేష్, చివేముల మండల ఉపాధ్యక్షుడు చెరుకుపల్లి సుధాకర్, చివేముల మండల ఇన్చార్జి చెరుకుపల్లి రజనీ కుమార్, మధు, సైదులు, జాను, నర్సయ్య పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంతోషిమాత బ్రహ్మోత్సవాలు

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ సంతోషి మాత దేవాలయం ప్రతిష్ఠించబడి 28 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం ఘనంగా బ్రహ్మోత్సవము నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారు జామున శ్రీ సంతోషిమాత, శ్రీ సత్యసాంబశివుడు, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ సంతాన నాగదేవత, శ్రీ మానస దేవి దేవతామూర్తులకు ప్రత్యేక పంచామృత అభిషేకములు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కలశ స్థాపన పూజ పుణ్యాహవాచనం మంటపారాధణ పూజలు నిర్వహించారు. మహిళలచే సామూహికంగా కుంకుమార్చన, మల్లెల పూజా, గాజుల పూజ, పసుపు కొమ్ముల పూజ నిర్వహించారు. రుద్ర, లలిత గణపతి హోమము నిర్వహించి మహా పూర్ణాహుతి నిర్వహించారు. శ్రీ సంతోషిమాత అమ్మవారికి త్రిభువన మహా సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించి బ్రహ పరిసమాప్తి చేశారు. ఈ సందర్భంగా భకు _లకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వ హి ంచారు. ఈ పూజా కార్య క్రమాల్లో దేవాలయ అర్చకులు భట్టారం వంశీకృష్ణ శర్మ, దరూరి కృష్ణమాచార్యులు, దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశ గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, కమిటీ సభ్యులు పబ్బా ప్రకాష్, బెలిదే అశోక్ కొత్త మల్లికార్జున్, దేవరశెట్టి సోమయ్య, యమా వెంకటేశ్వర్లు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, మహంకాళి ఉపేందర్, ముదిరెడ్డి లింగారెడ్డి, నూకా రవిశంకర్, బ్రాహ్మండ్లపల్లి శివప్రసాద్ ముత్యాలమ్మ, పద్మ, కవిత, లీల, సూర్య కళ, ప్రభావతి, రత్నమాల, కనకరత్నం, జగదీశ్వరి, విజయలక్ష్మి, మమత, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం, భక్తులు పాల్గొన్నారు.

# ఉన్నం చెన్నకేశవులు సేవలు చిరస్మరణీయం

## - డీఎస్పీ రాజశేఖర్‌రాజు

*నిడమనూరు, జూన్ 16, ప్రభాతవార్త:*



జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, పోలీస్ అమరవీరుడు ఉన్నం చెన్నకేశవులు సేవలు చిరస్మరణీయమని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. అదివారం నిడమనూరు పోలీస్ స్టేషన్, యూత్‌క్లబ్ అధ్వర్యంలో అమరవీరుడు ఉన్నం చెన్నకేశవులు 21వ వర్ధంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్న పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చెన్న కేశవులు చౌతికంగా లేకపోయిన అతన్ని ప్రతి సంవత్సరం స్మరించుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. 2003 జూన్ 16న మేళ్లచెరువు మండలం నెమలిపురి గ్రామంలో డ్యూటీలో ఉన్న పోలీసులపై నక్సల్స్ మందుపాత్రకు గురై చనిపోయిన ముగ్గురిలో ఒకరైన నిడమనూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ చెన్న కేశవులన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గోపాలరావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, ఉన్నం శ్రీనివాస్, ఏఎస్ఐ జోజి, జాతీయ కబడ్డీ క్రీడాకారులు ఎం. వెంకటయ్య, షహీద్, పోలేపల్లి యాదగిరి, పెద్దమాం, రాజు, దుబ్బ శ్రీనివాస్, కుటుంబ సభ్యులు ఉన్నం పూర్ణచందర్‌రావు, ఉన్నం ఉషా కిరణ్, చెన్నకేశవ యూత్ క్లబ్ అధ్యక్షులు ఉన్నం ఈశ్వర్‌ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.




# వైభవంగా చౌడమ్మతల్లి లింగమంతుల స్వామి నెలవారం పండుగ

*పెన్‌పహాడ్,16జూన్,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన లచ్చిమల్ల సైదులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా,ఆదివారం టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెవుల భిక్షం ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. సైదులు వామపక్ష భావజాలంతో జీవితాంతం గడిపారని కొనియాడారు.ఆయన కుమారుడు టియుటిఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షులు,ప్రభుత్వ ఉపాధ్యాయుడు లచ్చిమల్ల వెంకన్నను,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట జిల్లా నాయకులు పొదిల కృష్ణ,మాజి ఎంపిటిసి గుర్రం అమృతరెడ్డి,పరెడ్డి వీరారెడ్డి,దయాకర్‌రెడ్డి, సురేష్,పెరుమాళ్ల హుస్సేన్,తదితరులు ఉన్నారు

# ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

## మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

*నూతనకల్,16జూన్,ప్రభాతవార్త:*



ఇటీవల జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపొందిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని శాలిగౌరారంలోని వారి నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మండలంలో నెలకొని ఉన్న సమస్యలను వారికి వివరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,నాయకులు పన్నాల మల్లారెడ్డి,జాంగీర్,సాయి,తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*గుండాల ప్రభాతవార్త:*

గుండాల మండలంలోని సుద్దాల జడ్పీహెచ్ఎస్‌లో 2007-08 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మాధవి లత, జగన్, జయశ్రీ, కృష్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# పాడి రైతులకు సకాలంలో బిల్లులు అందజేయాలి

ఆలేరు (ప్రభాతవార్త):



శ్రీ కృష్ణ పాల సంఘం సభ్యులు పాడి రైతులకు సకాలంలో బిల్లులు అందజేయాలని శ్రీ కృష్ణ పాల సంఘం సొసైటీ చైర్మన్ దూడల సురేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో శ్రీ కృష్ణ పాల సంఘం సొసైటీ ఆధ్వర్యంలో డైరెక్టర్లతో కలిసి ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులకు మదర్ డైరీ నుండి రావాల్సిన మూడు నెలల పాల బిల్లులు అందడం లేదన్నారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రతీ 15 రోజులకి బిల్లులని చెల్లించాలని మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డిని కోరారు. మదర్ డైరీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి న్యాయం చేసిన విధంగా, పాడి రైతులకు సకాలంలో బిల్లులు అందించి ఆదుకోవాలన్నారు. ఈనెల 30వ తేదీన సొసైటీ పాల సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ పాల సంఘం డైరెక్టర్లు జల్లి నరసింహులు, మొరిగాడి అశోక్, రమేష్, బలరాం, సిద్దిరాములు, శివుడు, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాలు హై స్కూల్లో 2008-09 సంవత్సర 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు చదువుకున్న కాలము నాటి జ్ఞాపకాలను గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, శేఖర్, సుప్రియ, విద్యార్థులు కవిత, అనిత, అరుణ, సునీత, పుష్ప, ధనుంజయ, రవీందర్, మల్లేష్, నవీన్, రమేష్, ఏషాల ఉద్దీప్, రాజు, ధర్మేంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని సన్మానించిన గోనె మధు

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్సీగా గెల్పొందిన తీన్మార్ మల్లన్న మల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు గోనె మధు ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలో తుర్కపల్లి మండలం చాలా వెనుకబడిన ప్రాంతమని, అనేక గిరిజన తండాలు ఉంటాయని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రత్యేక నిధులతో తండాలను, తుర్కపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అన్నారు.

## ఘనంగా చాడ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, రాజారాం, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, మాజీ సర్పంచ్ సోమల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ప్రశాంత్ జన్మదిన వేడుకలు

రాజాపేట (ప్రభాతవార్త):



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో రాజాపేట మండల బీఆర్ఎస్ నాయకులు నాగారం ప్రశాంత్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఫామ్ హౌస్కు వెళ్లి కేసీఆర్ ఆశీర్వాదం పొందగా శాల్వాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. రాజాపేట మండలం సోషల్ మీడియా కన్వీనర్ సురేష్, ఇతర నాయకులు, జర్నలిస్టులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సంతాప కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు

రాజాపేట (ప్రభాతవార్త):



తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య మాతృమూర్తి దశదినకర్మలో ఆదివారం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు పాల్గొని నివాళులు అర్పించారు. ప్రసాద రావుతో పాటు ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండి.షానూర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జి.సతీష్, ఆలేరు మండల అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గంగాధరి, రాజాపేట కోశాధికారి కనుకుంట్ల శేఖర్, జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధపురంలో ముగిసిన ఉత్సవాలు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేతా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నాలుగు రోజులపాటు జరిగిన దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి వరకు ముగిసాయి. ఈనెల 13వ తేదీ గురువారం నుండి ప్రారంభమైన ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా జరిగాయి. మొదటిరోజు సుప్రభాత సేవతో ప్రారంభమై రెండో రోజు శుక్రవారం శ్రీ స్వామివారి తిరు కళ్యాణోత్సవం అన్న ప్రసాద వితరణ రథోత్సవం మూడో రోజు శనివారం పూర్ణాహుతి నాలుగో రోజు ఆదివారం చివరిరోజు ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అన్నకుటోత్సవం సాయంత్రం పుష్పయాగం, బ్రహ్మోత్సవం, ఆశీర్వచనం కార్యక్రమాలు జరిగాయి. ఆలయ చైర్మన్ చింతకింది రామదాసు, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వల్లకాటి బాబురావు, సభ్యులు, దాతలు, భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిత్యం ఉదయం, సాయంత్రం, వివిధ భజన మండలి, భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయం పచ్చని తోరణాలు పూలమాలలు విద్యుత్ దీపాలతో అలంకరించారు.

**యాద్రాద్రి భువనగిరి వార్త**

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

ఆలేరు (ప్రభాతవార్త):



దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మున్సిపల్ పరిధిలోని శ్రీ దుర్గా మాత ఉత్సవాలు వేడుకలు పురస్కరించుకొని, ఆదివారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి దంపతులు దుర్గామాతను దర్శించుకొని దుర్గామాతకు నూతన వస్త్రాలు అందజేశారు. ఆలయ అర్చకులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్, బేతి రాములు, సాగర్ రెడ్డి, మంగ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి ఆదినారాయణ సస్పెండ్

**-జిల్లా అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి**

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన వల్లందాసు ఆదినారాయణను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండం సంజీవరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చందుపట్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పిఏసిఎస్ చైర్మన్ మండడి లోఖ్య నరసింహా రెడ్డి గతంలో చేసిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి వల్లందాస్ ఆదినారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్ధారణ కావడంతో పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు. ఇట్టి విషయాన్ని జిల్లా అధ్యక్షుడు వారి లేఖ ద్వారా మీడియాకు విడుదల చేశారు.

## నాగిరెడ్డిపల్లిలో ఘనంగా రేణుక ఎల్లమ్మ, మల్లికార్జున స్వామి పండుగ

**-స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం**

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం రేణుక ఎల్లమ్మ, మల్లికార్జున స్వామి పండుగ కార్యక్రమంలో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా గ్రామస్తులు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, ఎంపీటీసీ పాశం శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి జూన్ 16 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యు లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తులకు కిక్కిరిసిన యాద్రాద్రి









**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయానికి పోటెత్తిన భక్తులు. రాష్ట్ర నలుమూల నుంచి పెద్ద ఎత్తున స్వామివారికి దర్శనానికి తరలివచ్చిన భక్తులు ఆదివారం ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. క్యూ కాంప్లెక్సు, ప్రసాద విక్రయశాల, కళ్యాణ మండపము, సత్యనారాయణ స్వామి వ్రత మండపాలు, కళ్యాణ కట్ట, స్వామివారి పుష్కరిణి భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి దర్శనానికి వేలాదిమందిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేస్తూ స్వామివారిని సులువుగా దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో చిన్న చిన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్న భక్తులు రెండు రోజులు సెలవు రోజులు కావడంతో ఆదివారం పద్యె సంఖ్యలో భక్తులు తరలివవచ్చారు. స్వామివారి ధర్మ దర్శనానికి సుమారు మూడు నుంచి, నాలుగు గంటల సమయం పట్టుతుండడంతో ప్రత్యేక దర్శనానికి గంట నుంచి రెండు గంటల సమయం పడుతున్నట్లుగా భక్తులు తెలిపారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఇంకా సరిపడ వసతులు ఏర్పాటు చేయవలసిందిగా ఆలయ అధికారులను భక్తులు కోరారు. భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో ఆలయానికి ఆదాయం కూడా అదే తరహాలో పెరుగుతూ వస్తుంది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి ఆలయంపై ప్రత్యేక దృష్టి సారించి భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని సరిపడ వసతులుపై దృష్టి పెటట్టాల్సిందిగా భక్తులు కోరుతున్నారు..

## జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

### కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్



**ప్రభాతవార్త, సూర్యాపేట:** నందలాలన పవర్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని శాఖల జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసే జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాలకు అందేలా కృషి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు మనందరం పనిచేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. 2018 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన కలెక్టర్ తేజ సునందలాల్ పవర్ స్వస్థలం బీహార్ జిల్లాకు చెందినవారు. మహబూబ్‌నగర్‌లో అసిస్టెంట్ కలెక్టర్‌గా, అదనపు కలెక్టర్‌గా పనిచేశారు. కామారెడ్డి జిల్లాలో అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం వనపర్తి జిల్లా కలెక్టర్గఆ బాధ్యతలు స్వీకరించి బదిలీపై సూర్యాపేట కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బీఎస్ లత, ఏఓ సుదర్శన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సింహాచలం తరహాలో యాదాద్రిలో గిరిప్రదక్షిణకు కసరత్తులు



ఏర్పాట్లను కాలినడకన పరిశీలించిన దేవస్థాన ఈవో



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** సింహాచలం తరహాలో యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో గిరిప్రదక్షిణకు అధికారులు శ్రీకారం చుట్టారు. స్వాతి నక్షత్రం రోజు సుమారు 5వేల మంది గిరిప్రదక్షిణలో పాల్గొన్నట్లు దేవస్థాన ఈవో భాస్కర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరి ప్రదక్షిణ అనంతరం స్వామివారి దర్శనం ఉచితంగా కల్పించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి గిరి ప్రదక్షణ విశిష్టత యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారు ఆవిర్భవించిన స్వాతి నక్షత్రము అత్యంత విశేషమైనది. స్వయంభూ క్షేత్రమైన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామివారి కొండ యందు స్వామివారు ప్రతి అణువు అణువు వ్యాపించి ఉన్నట్టు పురాణ ఇతిహాసములలో చెప్పబడినవని, దీంతో స్వాతి నక్షత్రమున గిరిప్రదక్షణ చేయుట వలన దుష్ట గ్రహ, వ్యాధి గ్రహ ప్రయోగ బాధ నివారణ, గ్రహ దోష నివారణ, సంతానార్థులకి సంతానము, వివాహము కాని వారికి వివాహము ఏ ఏ కోరికలతో భక్తులు ఇబ్బంది పడుతున్నారో వారు ఓం శ్రీ లక్ష్మీనారసింహాయ నమ: అను నామ స్మరణలతో యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి గిరి ప్రదక్షణ చేస్తారో వారికి స్వామివారి అనుగ్రహముతో సమస్త కోరికలు నెరవేరి గిరి ప్రదక్షిణ ఫలము పొంది శ్రీ లక్ష్మీనృసింహుని కృపకు పాత్రులవుతారనే నమ్మకంలో వేలాదిగా గిరిప్రదక్షణలో పాల్గొన్నట్లు వివరించారు. భక్తులలో భక్తిభావం పెంపొందించేందుకు, స్వామివారి గిరిప్రదక్షణ చేసే వారి సంఖ్య పెంచుటకు గాను ఈ నెల 18న మంగళవారం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని ఉదయం 5 గంటలకు కొండక్రింద వైకుంఠ ద్వారం నుండి గిరి ప్రదక్షణ ప్రారంభించి తిరిగి వైకుంఠ ద్వారం వరకు గిరిప్రదక్షణ కార్యక్రమము నిర్వహించబడుతుందని, ఇట్టి గిరిప్రదక్షిణ నందు అధిక సంఖ్యలో ఉద్యోగ సిబ్బంది, వర్తక సంఘం, స్థానికులు, భక్తులు అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆలయ కార్యనిర్వహణ అధికారి భాస్కరరావు కోరారు.

## నల్గొండ జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా సి.నారాయణ రెడ్డి



**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జూన్ 16:** శనివారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు జిల్లా కలెక్టర్లను బదిలీ చేయగా నల్గొండ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న దాసరి హరిచందన బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో నూతన జిల్లా కలెక్టర్‌గా సి.నారాయణరెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న ఆయన ఆదివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలను చేపట్టారు. ముందుగా నల్గొండ జిల్లాకు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి స్థానిక ఆర్ అండ్ బి అతిధి గృహం వద్ద రెవెన్యూ అదనపు కలెకస్టరన జే.శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో రవి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాసులు పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నూతన కలెక్టర్ నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగానే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, కలెక్టరేట్ ఏఓ మోతిలాల్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా పదవి బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా నూతన కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. నూతన జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికిన వారిలో సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ భూమయ్య, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మోతిలాల్, జిల్లా కలెక్టర్ సీసీలు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# దాసారంలో వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ మహోత్సవం

### డ్రై ఫ్రూట్స్ అలంకరణలో ఆకటుకున్న దేవతామూర్తులు

*నేరేడుచర్ల జూన్ 16 (ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దాసారం గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా శ్రీవెంకటేశ్వరస్వామివారి షోడాశ వార్షికోత్సవ మహోత్సవాన్ని నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా డ్రై ఫ్రూట్స్ తో ఆలయంలోని విగ్రహమూర్తుల అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. గ్రామ పురోహితుడు హరి సురేష్‌కుమార్ శర్మ, ఆలయ అర్చకులు కొలిచెన రవికుమార్‌శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక గణపతిపూజ, పుణ్యాహవచనం, సకల దేవతల మండపారాధన, అభిషేకాలు, మూలమంత్ర హోమాలు, శాంతి కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు. వార్షికోత్సవ



మహోత్సవంలో గ్రామస్తులతోపాటు పరిసరగ్రామాల భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొనడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

# ఫాదర్స్‌డే నాడు తండ్రి రుణం తీర్చుకున్న కుమార్తె

### తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

*మధిరరూరల్, జూన్ 16, (ప్రభాతవార్త:*

టెక్నాలజీలోజెట్ స్పీడ్‌తో ముందుకెళ్తున్నా సమాజంలో స్త్రీ, పురుష భేధభావాలు కొనసాగుతూనే ఉన్నాయి. చదువు, ఉద్యోగం, టెక్నాలజీలో పురుషులకు ధీటుగా మహిళలు దూసుకుపోతున్నా పితృకర్మల విషయాల్లో స్త్రీలపై ఆంక్షలు అలాగే ఉన్నాయి. తల్లిదండ్రులు చనిపోతే కొడుకులే కర్మకాండలు చేయాలి. ఒకవేళ వారికి మగపిల్లలు లేకపోతే బంధుల్లో ఎవరైనా కర్మకాండలు నిర్వహిస్తారు. కానీ... ఇప్పుడు కొంతమంది మహిళల్లో మార్పులొస్తున్నాయి. అలాంటి కట్టుబాట్లకు చెక్ పెడుతున్నారు. మగపిల్లలను కన్నట్లుగానే తమను కూడా కన్నారు. అలాంటప్పుడు తామెందుకు కర్మకాండలు చేయకూడదంటూ తల్లిదండ్రుల కర్మకాండలు నిర్వహిస్తున్నారు. ప్రతి తండ్రి తన అంతిమ సంస్కారాలు చేసేందుకు కొడుకును వారసుడిగా కోరుకుంటారు. పున్నామ నరకం నుంచి నుంచి తలకొరివి పెట్టిన కొడుకు తప్పిస్తాడని భావిస్తాడు. కానీ కొడుకు కంటే కూతురు తక్కువేం కాదంటూ కూతురే కొడుకై తండ్రికి దహన సంస్కారాలు నిర్వహించి తలకొరివి పెట్టిన సంఘటన మధిర మండలం మాటూరుపేట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. మాటూరుపేట గ్రామానికి ధనిశెట్టి అప్పారావుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అప్పారావు ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. కుమారుడు లేకపోవడంతో కుమార్తె రాజేశ్వరి తండ్రికి తలకొరివి పెట్టి కన్నరుణం తీర్చుకుంది. ఈ సంఘటన ఫాదర్స్‌డే నాడు జరగటం విశేషం. ఈ సందర్భంగా రాజేశ్వరిని పలువురు గ్రామస్థులు అభినందించారు.



# బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద మౌలిక వసతులు కల్పించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 16 (ప్రభాతవార్త*

బక్రీద్ పండుగ పురస్కరించుకొని ఈద్గా వద్ద కనీస వసతులు కల్పించాలని పలువురు ముస్లిం నాయకులు అన్నారు. ఆదివారం పట్టణ సమీపంలోని ఈద్గాలో సోమవారం జరిగే బక్రీద్ పండుగ ప్రత్యేక ప్రార్థనల ఏర్పాట్లను పరిశీలించిన ముస్లిం మైనార్టీ నాయకులు అనంతరం మాట్లాడుతూ ఈద్గా వద్ద నీటి వసతి కల్పించడంతోపాటు పారిశుధ్యం, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, అలాగే ఈద్గాలో, రహదారిలో ఉన్న కంపచెట్లను తొలగించి బాగు చేయాలన్నారు. ఉదయం 9గం.లకు ఈద్గా వద్దకు బక్రీద్ (ఈద్ అజః హా) పండుగ నమాజ్ కోసం నియోజకవర్గంలో వందలాదిగా తరలి వస్తారని, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక వసతిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంలో నాయకులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డితో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను తెలిపి వాటిని పరిష్కరించి పండుగ నమాజ్‌ప్రార్థనలకు సహకరించాలని తెలిపారు. సోమవారం జరిగే బక్రీద్ (ఈద్ అజః హా) పండుగ కొరకు హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని



లింగగిరి రోడ్డులో గల ఈద్గాలో ఉదయం 9గం.లకు పండుగ నమాజ్ ప్రార్థనల కోసం వందలాది మంది ముస్లింలు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మజీద్ కమిటి వక్ఫ్ మాజీ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ, నల్లగొండ జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ డైరెక్టర్ షేక్ సైదా, మదీనా మస్జీద్ కమిటి అధ్యక్షులు మొహమ్మద్ యాసిన్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జానీపాషా, షేక్ ముస్తాఫా, షేక్ మొయిన్, షేక్ సమీర్, షేక్ జానీపాషా, షేక్ నాగుల్, ఎండి.బాషాలు పాల్గొన్నారు.

# సమస్యలపై పోరాడిన యోదుడు కడియం నర్సిరెడ్డి

### -సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

*నేరేడుచర్ల జూన్ 16 (ప్రభాతవార్త*

నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజా సమస్యలపై ఎర్రజెండా నాయకత్వంలో పోరాడిన యోధుడు కామ్రేడ్ కడియం నర్సిరెడ్డి అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆయన ఆదివారం గరిడేపల్లి మండలం కొత్తగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సీపిఎం సీనియర్ నాయకులు కడియం నర్సిరెడ్డి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి కొత్తగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ నిర్మాణాన్ని విస్తరించడంలో, ఉద్యమాన్ని కాపాడటంలో నర్సిరెడ్డి పాత్ర మరువలేనిదన్నారు. చేపట్టిన ఎర్రజెండా బాటలో నడుస్తూ ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. గ్రామంలో పార్టీ నాయకుల మీద శతృవుల దాడులను, నిర్బంధాలను ఎదురొంటూ కేసులు పెట్టి కుటుంబాన్ని ఇబ్బందులపాలు చేసినా ఎర్రజెండాను విడువలేదన్నారు. గ్రామంలో సిపిఎం పార్టీ సర్పంచ్‌ను గెలిపించడంలో కీలకపాత్ర పోషించి గ్రామాభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం నిర్వహించాడని పేర్కొన్నారు. రాజకీయ విలువకు తిలోదకలిస్తూ పూటకోపార్టీ మారుతున్న నేటి పరిస్థితుల్లో చిన్నతం నుండి సిపిఎం పార్టీలో కడవరకు కొనసాగడం హర్షణీయమన్నారు. కామ్రేడ్ నర్సిరెడ్డి మృతికి సిపిఎం పార్టీ జిల్లా కమిటి పక్షాన కుటుంబానికి సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌కె .యా కూబ్, రంగాపురం మాజీ సర్పంచ్ బోయిళ్ల జ్యోతి అర్జున్, నవీన్, గుండు నర్సయ్య, అప్పయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# వనితా లెజెండ్ మెగా సేవా కార్యక్రమాలు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 16 (ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ఆర్య వైశ్య సత్రం నందు వనితా లెజెండ్ క్లబ్ అధ్యక్షురాలు పబ్బతి స్రవంతి, సెక్రటరీ చేపూరి వాణిల ఆధ్వర్యంలో ఆదివారం మెగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 5గురు సీనియర్ సిటిజన్స్‌కి వారి సహాయార్ధం చేతికర్రలు అందించారు. అలాగే 30 మంది విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ కిట్‌తోపాటు హుజూర్‌నగర్ అంబేద్కర్ కాలనీలోని గవర్నమెంట్ స్కూల్ జిప్పీ అనాధాశ్రమానికి మీలా వాసుదేవ్ సహకారంతో 2 వాటర్ ట్యాంకులు బహుకరించడం జరిగింది. హుజూర్‌నగర్ ఏఎస్ఐ రమేష్, సేవా కార్యక్రమాలకు గాను సన్మానం, చిరు సత్కారం చేశారు. అలాగే హుజూర్‌నగర్ ఆర్యవైశ్య క్లబ్‌కి వనితాక్లబ్ గుర్తుగా రెండు కుర్చీలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డం పవన్‌కుమార్, పి.వి.లక్ష్మీనారాయణ, మీలా వాసుదేవ్, కలకొట అనిత, జూలకంటినాగరాజు, ఊర వెంకయ్య, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, చేపూరి నర్సింహారావు, ఒరుగంటి మనీషా, పొలిశెట్టి నిత్య, భూపతి శృతి, త్రిపిరిశెట్టి ప్రవళిక, దోర్నాల దయాకర్, రాధ, ఉప్పల రాంనరేష్ తదితరులు పాల్గొన్నారు

# సూర్య దేవునికి ఘనంగా అర్చనలు, పారాయణములు

*మేళ్లచెరువు జూన్ 16 (ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యదేవునికి సూర్యనమస్కారాలు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకవములు, హారతులు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నల్ల రేగడి భూముల్లో పత్తి పంట అధిక దిగుబడి

*మేళ్లచెరువు జూన్ 16 (ప్రభాతవార్త*

మండలంలోని రేవూరు గ్రామంలో ఆదివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ నల్ల రేగడి భూముల్లో పత్తి పంట అధిక దిగుబడి వస్తుందని అన్నారు. ఇప్పటి నుంచి జూలై 15లోపు వర్షాధారంగా పత్తి సాగు చేసే రైతులు విత్తనాలను చల్లుకోవాలని తెలిపారు. పత్తి విత్తనాలకు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలని, కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడా క్లోరొఫైడ్, డబ్ల్యుఎస్ 5 గ్రా.లతో విత్తనాలతో శుద్ధి చేసి విత్తుకోవాలన్నారు. పత్తి విత్తనాలు వ్యవసాయశాఖ నుంచి లైసెన్స్ పొందిన దుకాణాల వద్దనే కొనాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని, దుకాణముల్లో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, పంట చేతికొచ్చేంత వరకు విత్తనాల బిల్లులు దాచిపెట్టాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేందుకు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులకు వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రతి నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. వ్యవసాయ భూములకు పచ్చిరొట్ట ఎరువులు. చెరువు మట్టి, పశువుల ఎరువులు, గొర్రెల, మేకల ఎరువులు వాడాలన్నారు. పత్తి సాగు గురించి, విత్తనాల ఎంపిక గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయశాఖ సిబ్బంది అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలలో హాలు నిర్మించడం అభినందనీయం

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

సంకె పెల్లి ఈషారెడ్డి జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని పాఠశాలలోని పిల్లలకి ఉపయోగపడే విధంగా పెద్ద హాలు నిర్మించడం అభినందనీయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈషారెడ్డి మెమోరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన హాలును ఎమ్మెల్యే మందుల సామేలు, సేటట్ ఫైనాన్స్ కమిటీ సభ్యులు సంఖ్యాపెల్లి సుధీర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈషా రెడ్డి పేరుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని కోరారు. మన ఊరు మన బడి కింద మంజూరైన పనులను వేగవంతంగా చేపిస్తామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని చెప్పారు. గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో పాఠశాల టాపర్గా నిలిచిన ఇద్దరు విద్యార్థులకు రూ. 5వేలు చొప్పున నగదు బహుమతులు ఈసారెడ్డి ట్రసస్ట కన్వీనర్ విజయ రెడ్డి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సాంేలు సుధీర్ రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కాంర్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ ప ర్సన్ చాగంటి అనసూయ రావ ులు, వైస్ చైర్మన్ సరళ, ప్రధానోపాధ్యాయులు దామర శ్రీను, కౌన్సిలర్లు వై.నరేష్, పాలకుర్తి రాజయ్య, బత్తుల శ్రీను, భాస్కర్, ప్రియలత రాము గౌడ్, హనుమంతు, పిఎసిఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రహమాన్ అలీ, మంద పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నిధుల లేమితో అర్ధాంతరంగా ఆగిన ఆరోగ్య ఉప కేంద్రం

**ఎప్పుడు పూర్తయ్యేనోరోగులకు సేవలు ఎప్పుడు అందించెనో**

**సిబ్బందికి గ్రామ పంచాయతీ కార్యాలయంలో తప్పని విధులు**

**పెన్‌పహాడ్,16జూన్,ప్రభాతవార్త:**

గ్రామాల్లో ప్రజలకు అనారోగ్యం ఏర్పడినప్పుడు సేవ లందిం చడం కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాలను గత ప్రభుత్వం పల్లె దవాఖానాలుగా మార్చింది. కొన్ని గ్రామాలలో శిథిలావస్థలోఉన్న ఉప కేంరదాల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభించకపోగా, మం డ లం లోని అనంతారం గ్రామంలో గత సంవత్సరం క్రితం నూతనంగా నిర్మాణం చేపట్టిన ఆర్యోగ ఉప కేంద్రానికి ఎన్‌హెచ్ఎం నిధులనుండి 20 లక్షల నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టి నిధుల లేమితో కాంట్రాక్టర్ భవన నిర్మాణాన్ని అర్థాంతరంగా ఆపివేశారు. దీంతో మేజర్ గ్రామ పంచాయతీ అయిన అనంతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రంలో రోగులకు అందవలసిన ఆరోగ్య సేవలు అందకపోవడంతో పట్టణాల్లోని ప్రైవేటు దావఖానాలకు వెళ్లి వ్యయ ప్రయాసలకోర్చి డబ్బులు ఖర్చు పెట్టుకుని వైద్యం చేయించుకుంటున్నారు. ఈ ఆరోగ్య ఉప కేంద్రానికి నిధులు కేటాయించేది ఎప్పుడో... తమకు వైద్య సేవలు అందేది ఎప్పుడోనని గ్రామ ప్రజలు ఎదురు చూస్తున్నారు. కాగా భవన నిర్మాణం పూర్తి కాక పోవడంతో సిబ్బంది స్థాయిన గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే రోగులకు సేవలు అందిస్తున్నారు. ఈ ప్రభుత్వంలోనైనా నిధులు కేటాయించి త్వరితగతిన ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణం పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ భవన నిర్మాణానికి నిధుల కేటాయింపు జరిగేనో లేదో వేచి చూడవలసిందే..



# పాల కేంద్రం చైర్మన్‌గా పోడేటి మల్లయ్య ఎన్నిక

**తుంగతుర్తి, జూన్ 16 ప్రభాతవార్త:**



తుంగతుర్తి మండల కేంద్రంలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం చైర్మన్‌గా పోడేటి మల్లయ్య ఆదివారం ఎన్నికయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్‌రావు నూతన చైర మ్రన్‌ను, పూర్వపు చైర్మన్‌లను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ సొసైటీ బలోపేతానికి, పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా చౌడమ్మతల్లి లింగమంతుల స్వామి నెలవారం పండుగ



**పెన్‌పహాడ్,16జూన్,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో గత నెల 27న నిర్వహించిన యాదవుల కుల దైవం చౌడమ్మతల్లి లింగమంతుల స్వామి జాతరను పురస్కరించుకుని చౌడమ్మతల్లికి ఆదివారం నెలవారం పండుగను యాదవ కులస్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్‌పహాడ్ ,మాచారం గ్రామాల యాదవులు పెద్ద సంఖ్యలో ఆలయం వద్దకు విచ్చేసి దేవాలయ ప్రాంగణంలో మహిళలచేత పాలతో బోనం వండి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి భక్తితో బోనాలు సమ ర్పించారు. అనంతరం కుల పెద్దలు డప్పు వాయిద్యాలతో ఓ లింగా నామస్మరణతో నృత్యాలు చేశారు. తమ పిల్లా పాపలను ,పా డిపశువులను, గ్రామ ప్రజలను చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పెద్దగొల్ల మున్నా కొములయ్య, రామచంద్రయ్య, బొల్లక సోమయ్య, మెంతబోయిన గోపాల్, మున్న లింగయ్య, బొల్లక పెంటయ్య, బొల్లక దేవయ్య, మున్న రమేష్, మున్నా శ్రీను, మెంతబోయిన మల్లేష్, గుండబోయిన శ్రీశైలం, దూబని మల్లేష్, గుండబోయిన లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.




# వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు


**తిరుమలగిరి ప్రభాతవార్త:**



తిరుమలగిరి మండల కేంద్రంలో గత పది రోజుల నుండి తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. నేడు బక్రీదు పండుగ సందర్భంగా అనుమతులు లేకుండా పశువులను తీసుకెళ్లినట్లయితే ఆ పశువులను గోశాలకు అప్పగిస్తామని స్థానిక ఎస్సై సత్యనారాయణ తెలిపారు. పశువులను తీసుకెళ్లేటప్పుడు రైతులు కానీ, వేరే ఎవరైనా పశువులకు సంబంధించిన దరఖాస్తులు లేకుంటే ఆ పశువులను తీసుకెళ్లనీయమని ఆయన తెలిపారు. ఎవరైనా రైతులు గాని ఇతర వ్యాపారస్తులు గాని పశువులను తీసుకెళ్ళేటప్పుడు కంపల్సరీ రహదారి ఉండాలని వారు సూచించారు. ఆయన వెంట ఏఎస్ఐ నికోలస్, సిబ్బంది, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సామేల్

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన కనేబోయిన మల్లయ్య ఇటీవల మరణించగా అది తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజ్ నరేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుగర్ జనార్ధన్, పాలకుర్తి రాజయ్య, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీనివాస్, జితేందర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.